# అనసూయ సంక్రాంతి లుక్స్.. చీరలో ఇలా క్యూట్ క్యూట్ గా..


అనసూయ భరద్వాజ తెలుగులో అత్యంత క్రేజ్ అందుకున్న యాంకర్ లలో ఒకరు. అలాగే నటిగా తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపును సంపాదించుకుంది. తన అద్భుతమైన ఎనర్జిటిక్ స్క్రీన్ ప్రెజెన్స్‌తో కేవలం యాంకరింగ్‌లోనే కాకుండా, సినిమాల్లో కూడా ఆమె సత్తా చాటింది. అనసూయ నటించిన 'రంగస్థలం'లోని రంగమ్మత్త పాత్ర ఆమెకు బలమైన గుర్తింపును తెచ్చిపెట్టింది. ఆ తర్వాతి కాలంలో ఆమె వివిధ పాత్రల్లో కనిపిస్తూ ప్రేక్షకులను మెప్పించింది. ముఖ్యంగా నెగటివ్ షేడ్స్ ఉన్న పాత్రలతోనూ తన యాక్టింగ్ టాలెంట్‌ను ప్రదర్శించింది. అనసూయ కెరీర్‌లో వివిధ వైవిధ్యమైన పాత్రలు పోషిస్తూ మంచి అవకాశాలు అందుకుంది. ఆమె తన సినీ కెరీర్ ను జెట్ స్పీడ్ లో కొనసాగిస్తూనే సోషల్ మీడియాలో కూడా యాక్టివ్‌గా ఉంటూ, అభిమానులతో తన వ్యక్తిగత అనుభవాలను పంచుకుంటుంది. అందుకే, ఆమె పోస్టులు నెట్టింట్లో చర్చనీయాంశమవుతుంటాయి. ఇటీవల అనసూయ తన ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకున్న పతంగుల ఫోటోలు అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. చీర కట్టులో సంప్రదాయ శైలిని



ప్రదర్శిస్తూ, పతంగుల్ని చేతబట్టి ఆమె ఇచ్చిన హావభావాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ ఫోటోల్లో అనసూయ చీర కట్టుకు జతగా స్టైలిష్ లుక్స్, అందమైన మేకప్‌తో మరింత మెరిసిపోయింది. సొగసైన బ్లౌజ్ డిజైన్ ఆమె అందాన్ని మరింతగా హైలైట్ చేసింది. చీరతో బ్యూటీఫుల్ ఏంజెల్ లా కనిపిస్తూ, ఆమె సంక్రాంతి మూడ్‌ను ఫొటోల ద్వారా పూర్తి వివరంగా తెలియజేసింది. అనసూయ ఫోటోషూట్‌కి నెటిజన్ల నుంచి కూడా మంచి స్పందన లభిస్తోంది. పతంగుల నేపథ్యంలో ఆమె ఇచ్చిన పొజ్‌లు, తన చిరునవ్వుతో అందాన్ని మరింత మెరుగు పరుస్తున్నాయి. చీరకట్టులో నేటివిటీ టచ్ చూపిస్తూ, హాయిగా కనిపిస్తున్న అనసూయ కొత్త తరహా ఫోటోషూట్‌కు సంబంధించిన ఫోటోలు కాస్త వైరల్ అవుతున్నాయి. ప్రస్తుతం అనసూయ సినిమాల ప్రాజెక్టులతో కూడా బిజీగా ఉంది. ఆమె నటిస్తున్న ప్రధాన ప్రాజెక్టులలో 'ఫ్లాష్' ఒకటి. ఈ సినిమాలో ఆమె పాత్రకు ప్రత్యేకమైన ప్రాధాన్యత ఉందని తెలుస్తోంది. అంతేకాకుండా మరికొన్ని వెబ్ సిరీస్‌లు, షోస్‌కి కూడా అనసూయ తన ఆమోదాన్ని తెలిపినట్లు సమాచారం. వెండితెరపై ఆమె మరింత విభిన్న పాత్రల్లో కనిపించేందుకు అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

## 'ఏస్' గ్లింప్స్.. సేతుపతి మాస్ కిక్

మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి మరోసారి తన అభిమానులను అలరించడానికి డిఫరెంట్ గా సిద్ధమవుతున్నాడు. ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'ఏస్' నుంచి ప్రత్యేక గ్లింప్స్ విడుదలైంది. అరుముగకుమార్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో విజయ్ సేతుపతి సరసన రుక్మిణి వసంత్, యోగిబాబు, బి.ఎస్. అవినాష్, దివ్యా పిళ్లై, బబ్లూ, రాజ్‌కుమార్ తదితరులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. సినిమాటోగ్రాఫర్ కరణ్ భగత్ రావత్ అందించిన విజువల్స్, జస్టిన్ ప్రభాకరన్ అందించిన మ్యూజిక్ బ్యాక్‌డ్రాప్ ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తున్నాయి. 'ఏస్' చిత్రం వినోదంతో పాటు భారీ మాస్ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఫెన్నీ ఒలివర్ ఎడిటింగ్ అందించగా, ఏకే ముత్తు ఆర్ట్ డైరెక్షన్ చేపట్టారు. 7సీఎస్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై అరుముగకుమార్ ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్‌తో నిర్మించారు. విజయ్ సేతుపతి పాత్ర పేరును 'బోల్డ్ కన్నన్' అని పెట్టడం ఈ చిత్రంపై మరింత ఆసక్తిని రేకెత్తించింది. కొన్ని నెలల క్రితం విడుదలైన టీజర్, మిలియన్ల వ్యూస్ సాధించడంతో పాటు రికార్డులు సృష్టించింది.




తాజాగా విజయ్ సేతుపతి పుట్టినరోజు సందర్భంగా ఈ గ్లింప్స్ విడుదల చేయడం ఫ్యాన్స్‌లో భారీ అంచనాలు పెంచింది. గ్లింప్స్‌లో విజయ్ సేతుపతి తమిళ స్టైల్ కు తగ్గట్టుగా లుంగిలో, మలేసియాలోని ఎయిర్‌పోర్ట్‌లో దర్జాగా నడుస్తున్న సన్నివేశాలు, సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. అలాగే హై-ఓక్టేన్ యాక్షన్ సీన్స్, వేడుకల్లో ఆనందంగా డాన్స్ చేయడం, స్ట్రీట్ లో స్టైలిష్ సీన్స్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సన్నివేశాలు చూస్తుంటే సినిమా పూర్తి వినోదంతో కూడుకున్న మాస్ ఎంటర్‌టైనర్‌గా ఉండబోతున్నదని అర్థమవుతుంది. విజయ్ సేతుపతి నటన, ఆయన పాత్రకు ఉన్న డెప్త్, డైనమిక్ లుక్ అభిమానుల్లో ఆసక్తిని పెంచుతోంది. తమిళనాట మాత్రమే కాకుండా, చైనా వంటి అంతర్జాతీయ మార్కెట్లో కూడా విజయ్ సేతుపతి తనకంటూ ప్రత్యేక అభిమాన వర్గాన్ని సంపాదించుకున్నాడు. ఇటీవల మహారాజా సినిమా అక్కడ 100 కోట్ల క్లబ్ లో చేరడం విశేషం. ఇక ఈ చిత్రం విజయ్ సేతుపతికి మరొక గుర్తుండిపోయే విజయాన్ని అందించే అవకాశం ఉందని అభిమానులు ఆశిస్తున్నారు. ఇక 'ఏస్' చిత్రం థియేటర్లలో ఎప్పుడు విడుదలవుతుందో చూడాలి.




# మహా కుంభమేళాకి 'అఖండ 2' టీం.. ఎందుకంటే!



బాలకృష్ణ వరుసగా నాల్గవ విజయాన్ని సొంతం చేసుకున్నారు. అఖండతో ప్రారంభం అయిన బాలకృష్ణ విజయాల జోరు వీర సింహారెడ్డి, భగవంత్ కేసరిలతో హ్యాట్రిక్ దక్కించుకోగా తాజాగా సంక్రాంతికి వచ్చిన డాకు మహారాజ్ సినిమా సైతం సక్సెస్ టాక్‌ని సొంతం చేసుకుంది. వంద కోట్లకు పైగా వసూళ్లు సాధించిన డాకు మహారాజ్ సినిమా బాలకృష్ణ కెరీర్‌లో అత్యధిక వసూళ్లు నమోదు చేస్తున్న సినిమాగా నిలువబోతుంది.

ఇప్పటికే పలు చోట్ల బ్రేక్ ఈవెన్‌కి దగ్గర అయిన ఈ సినిమా వీకెండ్ పూర్తి అయ్యేప్పటికి అన్ని చోట్ల బ్రేక్ ఈవెన్ మార్క్‌ని చేరుకునే అవకాశాలు ఉన్నాయి. డాకు మహారాజ్ సినిమా సక్సెస్ జోష మీద ఉన్న బాలకృష్ణ ఇప్పటికే అఖండ 2 సినిమాను ప్రారంభించాడు. బోయపాటి శ్రీను దర్శకత్వంలో ఇప్పటి వరకు బాలకృష్ణ హీరోగా వచ్చిన సింహా, లెజెండ్, అఖండ సినిమాలు భారీ బ్లాక్ బస్టర్ విజయాలను సొంతం చేసుకున్నాయి. అందుకే అఖండ 2 తో మరో విజయాన్ని వీరి కాంబో దక్కించుకోబోతుంది. ప్రస్తుతం బాలకృష్ణ ఉన్న ఫామ్ నేపథ్యంలో అఖండ 2 పై అంచనాలు ఆకాశాన్ని తాకేలా ఉన్నాయి. అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా, అఖండ ను మించి సీక్వెల్‌కి దర్శకుడు బోయపాటి శ్రీను ప్లాన్ చేశాడు. ఈ ఏడాది సెప్టెంబర్‌లో సినిమాను దసరా కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకు రాబోతున్నారు. అఖండ 2 సినిమా షూటింగ్ కార్యక్రమాలు ప్రస్తుతం యూపీలో జరుగుతున్న మహా కుంభమేళాలో నడుస్తున్నట్లుగా తెలుస్తోంది. కుంభమేళాకి సంబంధించిన విజువల్స్‌ను క్యాప్చర్ చేసేందుకు గాను దర్శకుడు బోయపాటి శ్రీను అక్కడకు వెళ్లారు. అక్కడ కొన్ని కీలక సన్నివేశాలకు సంబంధించిన షూటింగ్ జరుపను న్నారు. బాలకృష్ణ డూప్‌తో కొన్ని సన్నివేశాల చిత్రీకరణ సైతం జరిపను న్నారు. ఆ తర్వాత బాలకృష్ణపై సన్నివేశాలను చిత్రీకరించి కుంభమేళ విజువల్స్‌తో మిక్స్ చేస్తారని తెలుస్తోంది. బాలకృష్ణ ను అఘోరగా చూపించబోతున్న అఖండ 2 లో మహా కుంభమేళ సన్నివేశాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయని అంటున్నారు. సనాతనధర్మంను చాటి చెప్పే విధంగా ఈ సినిమా ఉంటుంది అంటూ చిత్ర యూనిట్ సభ్యులు ఇప్పటికే ప్రకటించారు. సరైన సమయంలో కుంభమేళా జరుగుతుంది కనుక అఖండ 2 కోసం అక్కడి విజువల్స్‌ను వినియోగించుకోబోతున్నారు. గతంలో ఉన్న విజువల్స్‌ను వినియోగించుకునే అవకాశాలు కూడా ఉంటాయి. కాని దర్శకుడు బోయపాటి తనకు కావాల్సిన విధంగా విజువల్స్‌ను తీసుకోవడం కోసం తన టీంతో అక్కడకు వెళ్లారు. బాలకృష్ణ సైతం రెండు మూడు రోజులు అక్కడ షూటింగ్‌లో పాల్గొనే అవకాశాలు ఉన్నాయనే వార్తలు వస్తున్నాయి. కానీ ఇప్పటి వరకు ఆ విషయమై ఎలాంటి క్లారిటీ రాలేదు.

# పట్టుబట్టి మరీ 'పట్టుదల' సాధించారా?




డబ్బింగ్ చిత్రాల రిలీజ్ విషయంలో ఈ మధ్య కొత్త పోకడ తెరపైకి వస్తోన్న సంగతి తెలిసిందే. మాతృక భాషతోనే అన్ని భాషల్లోనూ చిత్రాన్ని రిలీజ్ చేయాలని చూస్తున్నారు. ఒకప్పుడు తమిళ సినిమా తెలుగులో రిలీజ్ అవుతుందంటే? దానికి పర్ఫెక్ట్ తెలుగు టైటిల్ ఫిక్స్ చేసి రిలీజ్ చేసేవారు.

కానీ ఇప్పుడు సీన్ మారింది. పాన్ ఇండియా పేరో? టైటిల్ మారిస్తే మీనింగ్ మారిపోతుందని మరో కారణమో చెప్పి మాతృక టైటిల్తోనే చిత్రాలు రిలీజ్ అవుతున్నాయి. ఆ మధ్య రిలీజ్ అయిన రజనీకాంత్ వెట్టేయాన్ ఇదే తమిళ్ టైటిల్ తో తెలుగులో రిలీజ్ అయింది. అంతకు ముందు అజిత్ నటించిన వలిమై కూడా ఇదే టైటిల్ తెలుగు ప్రేక్షకుల ముందుకొచ్చింది. రాయన్, తంగలాన్, కంగువ కూడా తమిళ టైటిల్ తోనే అన్ని భాషల్లోనూ రిలీజ్ అయ్యాయి. అవేవి కూడా సరిగ్గా ఆడలేదు. ఈ నేపథ్యంలో తమిళ టైటిల్స్ తో తెలుగు రిలీజ్లు ఏంటి? అనే అసంతృప్తి అభిమానుల్లో కనిపించింది. అందమైన తెలుగు టైటిల్ తో రిలీజ్ చేయడానికి సమస్య ఏంటి? అనే ప్రశ్న ఉత్పన్నమైంది. దీంతో అజిత్ తనీవు చిత్రం టైటిల్ విషయంలో వెంటనే అలెర్ట్ అయ్యారు. ఆ సినిమాకు తెలుగు టైటిల్ తెగింపు గా పెట్టి రిలీజ్ చేసారు. తాజాగా అజిత్ నుంచి ఇదే నెలలో విదాముయార్చీ రిలీజ్ అవుతుంది. వాస్తవానికి సంక్రాంతి కానుకగా రిలీజ్ అవ్వాలి. కానీ ఇదే నెలలో మరో తేదీకి వాయిదా వేసారు. విదాముయార్చీ అదిరిపోయే తెలుగు టైటిల్ ఫిక్స్ అయింది. పట్టుదల అనే టైటల్ తో ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. తెలుగు టైటిల్ పోస్టర్ కూడా రిలీజ్ అయింది. భారీ యాక్షన్ ఎంటర్ టైనర్ కి పట్టుదల అనే టైటిల్ పెట్టడంతో సినిమా పై ఓ అంచనాకి కూడా ప్రేక్షకుడు రాగలుగుతున్నాడు. ఇది ఎలాంటి సినిమా అయి ఉంటుందనే గెస్ కలుగుతుంది. తెలుగు టైటిల్ లో రిలీజ్ అయిన సినిమాలకు సక్సస్ రేట్ బాగుంది. ప్రేక్షకుల్లోకి వెళ్లడానికి కూడా తెలుగు టైటిల్స్ దోహద పడుతున్నాయి.

# పొట్టి గౌనులో పూనమ్ పాప అల్ట్రా గ్లామర్ ట్రీట్!

పూనమ్ బాజ్వా కెరీర్ తొలి రోజుల్లోనే తన అందం నటనతో ప్రేక్షకులను అమితంగా ఆకట్టుకుంది. మోడలింగ్ ద్వారా సినీ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన పూనమ్, ముఖ్యంగా తెలుగు, తమిళ, మలయాళ సినిమాలలో నటించి తనకంటూ ప్రత్యేక గుర్తింపును సంపాదించుకుంది. 'మొదటి సినిమా' అనే సినిమాతో తెలుగులో ఎంట్రీ ఇచ్చిన అమ్మడికి మొదట్లోనే మంచి అవకాశాలను అందుకుంది. అయితే, మొదట్లో ట్రెడిషినల్ పాత్రలకే ఎక్కువగా పరిమితమవడం



వల్ల స్టార్ హీరోయిన్ స్థాయికి ఎదగలేకపోయింది. మలయాళ చిత్రాలలో ఆమెకు మంచి అవకాశాలు లభించాయి, ముఖ్యంగా చిన్నా టౌన్ వంటి చిత్రాలు ఆమెకు గుర్తింపు తెచ్చాయి. పూనమ్ కెరీర్‌లో కొన్ని విరామాల తరువాత సెకండ్ ఇన్నింగ్స్ కోసం ప్రయత్నాలు మొదలు పెట్టింది. సోషల్ మీడియాలో తన అందంతో అభిమానులను అలరిస్తూ అవకాశాల కోసం వెయిట్ చేస్తోంది. సోషల్ మీడియాలో పూనమ్ బాజ్వా హాట్ టాపిక్‌గా నిలుస్తోంది. ఇటీవల విడుదలైన ఫోటోలలో, ఆమె తెల్లని చిన్న డ్రెస్‌లో ఎంతో ఆహ్లాదకరంగా కనిపించింది. ఒంపుసొంపుల డ్రెస్‌కి సరిపడే కాటాయ్ గ్లాసెస్‌తో బీచ్ బ్యాక్‌డ్రాప్ లో కనిపించిన ఈ లుక్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. మినిమల్ మెకప్‌తో తన సహజ అందాన్ని చూపిస్తూ ఫ్యాన్స్ నుండి ప్రశంసలు అందుకుంది. ఈ ఫోటోలలో పూనమ్ ఒదిగిన తళుకుల డ్రెస్ ఆమె గ్లామర్‌ను మరో మెట్టు ఎక్కించింది. సముద్ర తీరంలో సూర్యాస్తమయం నడుమ ఆమె తీసుకున్న స్టైలిష్ పోజులు నెటిజన్లను మైమరపించాయి. ప్రత్యేకంగా ఆమె ఫిట్నెస్ మెయింటెనెన్స్ ప్రశంసలందుకుంది. ఈ ఫోటోలకు లైక్స్, కామెంట్స్ కురుస్తున్నాయి. ప్రస్తుతం పూనమ్ పెద్దగా అవకాశాలు పొందలేదు. అయినప్పటికీ, కొత్త తరహా పాత్రల కోసం ప్రయత్నాలు చేస్తోంది. సెకండ్ ఇన్నింగ్స్‌లో ఆమెకు మరిన్ని అవకాశాలు వస్తాయో లేదో చూడాలి.

## ప్రభాస్ - పవన్ సినిమాలు.. నిద్రలేని రాత్రులు గడిపిన హాట్ బ్యూటీ

టాలీవుడ్ స్టార్స్ ప్రభాస్, పవన్ కల్యాణ్ లనే నమ్ముకుని ఉంది ఇస్మార్ట్ బ్యూటీ నిధి అగర్వాల్. గత మూడేళ్ళుగా మరో కొత్త ప్రాజెక్ట్ కమిట్ అవ్వకుండా 'హరి హర వీర మల్లు: పార్ట్ 1 %-% స్వార్డ్ %ఐం% స్పిరిట్' %ఱ% 'ది రాజాసాబ్' సినిమాల్లోనే నటిస్తోంది. డేట్స్ అడ్జెస్ట్ చేస్తూ, ఒకేసారి రెండు చిత్రాల షూటింగ్స్ లో పాల్గొంటోంది. ఇక ఈ సినిమాలు రిలీజైన తర్వాత ఖచ్చితంగా తన కెరీర్ మలుపు తిరుగుతుందని నిధి ధీమాగా ఉంది. తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో ప్రభాస్, పవన్ సినిమా షూటింగుల్లో ఎలాంటి డిఫికల్టీస్ ఫేస్ చేసిందనేదనేది వివరించింది. విజయవాడ, హైదరాబాద్ మధ్య ట్రావెల్ చేస్తూ నిద్ర లేకుండా వారం రోజులకు పైగానే రెండు సినిమాల చిత్రీకరణలో పాల్గొన్నట్లు తెలిపింది. "గత రెండు నెలలుగా నేను నాన్ స్టాప్ గా షూటింగ్ చేస్తున్నాను. దానికి గ్రేట్ ఫుల్ గా ఫీల్ అవుతున్నాను. ఎలాంటి కంప్లెయింట్స్ లేవు. పవన్ కల్యాణ్ తో 'హరి హర వీరమల్లు', ప్రభాస్ తో 'రాజాసాబ్' సినిమాలు చేస్తున్నాను. రెండు సినిమాల చిత్రీకరణ నాన్ స్టాప్ గా జరుగుతున్నాయి. ఒకే రోజు నేను రెండు షిఫ్ట్స్ షూటింగ్ లో పాల్గొన్నాను. హాఫ్ డే విజయవాడలో, హాఫ్ డే హైదరాబాద్ లో ఉన్నాను. 7 - 12 గంటల వరకూ విజయవాడలో వీరమల్లు షూటింగ్ చేసి, మధ్యాహ్నం 2-3 గంటల మధ్య ఫ్లైట్ లో హైదరాబాద్ వచ్చేదాన్ని. సాయంత్రం 4-10 గంటల



వరకూ రాజాసాబ్ షూటింగ్ లో పాల్గొన్నాను. ఆ తర్వాత రాత్రి 11 గంటలకు కారులో హైదరాబాద్ నుంచి బయలుదేరి, ఉదయం 4 గంటలకు విజయవాడకు చేరుకునేదాన్ని. ఎంత నిద్రపోయినా ఆ కార్లోనే. ఇదీ నా బిజీ షెడ్యూల్. అలా వారంన్నర రోజులు రెస్ట్ లేకుండా షూటింగ్స్ చేశాను" అని నిధి అగర్వాల్ చెప్పింది. "డేట్స్ మార్చుకునే అవకాశం లేకపోవడంతో, రెండు సినిమాలను మ్యానేజ్ చేస్తూ షూటింగ్స్ చేశాను. నా బెస్ట్ ఇవ్వడానికి ట్రై చేశాను. నిద్ర లేకపోవడం చాలా డిఫికల్ట్ గా అనిపించేది. రెండు మూడు రోజుల తర్వాత జాంబీ మోడ్ లోకి వెళ్ళిపోయాను. ఏం జరుగుతుందో నిజంగా నాకు అర్థం కాలేదు. అందులోనూ నేను కాఫీ కూడా తాగను. తీరిక లేకుండా పని చేస్తున్నా సరే, అలసిపోయినట్లు నాకు అనిపించేది కాదు. ఎందుకంటే ఆ సమయంలో కొన్ని గంటల పాటు జాంబీ మోడ్ లో ఉండేదాన్ని. కానీ అది చాలా సరదాగా ఉండేది" అని నిధి అగర్వాల్ తెలిపింది. పవన్ కళ్యాణ్, ప్రభాస్‌ల సినిమాలలో ఒకేసారి నటించడం తన అదృష్టమని, ఎంత కష్టమైనా పడడానికి సిద్ధపడ్డానని అమ్మడు పేర్కొంది. చివరిగా 2022లో 'హీరో' సినిమాలో కనిపించిన నిధి అగర్వాల్.. ఆ తర్వాత మళ్ళీ తెలుగు తెర మీద కనిపించలేదు. కెరీర్ లో ఇంత గ్యాప్ రావడానికి 'హరి హర వీరమల్లు' టీమ్ తో కుదుర్చుకున్న అగ్రిమెంట్ కారణమనే విషయాన్ని ఆమె వెల్లడించింది. లాక్ డౌన్ కు ముందే పవన్ కల్యాణ్ సినిమాకు సైన్ చేశానని, కానీ ఈ సినిమా ప్రాసెస్ జరగడానికి మూడున్నర నుంచి నాలుగేళ్లు పట్టిందని, ఈ ప్రాజెక్ట్ కంప్లీట్ అయ్యే వరకు వేరే ఇతర ప్రాజెక్ట్ ఒప్పుకోకూడదని తాను కాంట్రాక్ట్ మీద సైన్ చేశానని చెప్పింది. అందుకే ఆ సమయంలో చాలా ఆఫర్స్ వదులుకోవాల్సి వచ్చింది. కానీ ప్రభాస్ తో కలిసి నటించే ఛాన్స్ వచ్చినప్పుడు మాత్రం, ఎలాగైనా ఈ సినిమా వదులుకోకూడదని నిర్ణయించుకున్నానని నిధి చెప్పింది. వీరమల్లు మూవీ టీమ్ తో మాట్లాడి రాజాసాబ్ కు ఓకే చెప్పిందట. రాజాసాబ్, వీరమల్లు రెండూ వేటికవే భిన్నమైన సినిమాలని, 2025 తనకు బాగా కలిసొస్తుందని ఆశిస్తున్నానని నిధి చెప్పుకొచ్చింది.

